epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 24 | 03-04-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00








## చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

**డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి**

చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

2 లో..




## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది.

2 లో..

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

వార్త 2లో






## అమరావతికి ఆమోదముద్ర

**రాజ్యసభలోనూ ఏకగ్రీవం**

**బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం**

**రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది.

వార్త 2లో

## దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే నిరసన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబంధనలు ఎక్కడివని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజలు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని చెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.





## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

2

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

**కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం**

**ఎటిఎంలా ప్రాజెక్టు వాడుకున్న కెసిఆర్**


**ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్**

**అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్**

**రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

వార్త 2లో





2 లో..

## జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

**రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే**

**రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్**

# చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

## డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**

చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ. 185 నుంచి రూ. 125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ. 15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు




డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించా లని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమిషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

# మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ. 5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ. 1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ. 1,400 తగ్గడంతో రూ. 1,38,800 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ. 1,440 తగ్గడంతో రూ. 1,13,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ. 5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 2,50, 000 దగ్గర అమ్ముడవు తోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ. 2,55,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, బెంగళూరులో మాత్రం కిలో వెండి ధర రూ. 2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

# అమరావతికి ఆమోదముద్ర

## రాజ్యసభలోనూ ఏకగ్రీవం

## బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం

## రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

## 2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం

## తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**









ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

## పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

**సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

## రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే

## రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

## కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం

## ఎటిఎంలా ప్రాజెక్టును వాడుకున్న కెసిఆర్

## ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్

## అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్

## రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

# పెళ్లి చేసుకున్న నెలకే నవ వధువు ఆత్మహత్య

## కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవవధువు ఆత్మహత్య కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న నెల రోజులకే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడింది. 2020లో సోషల్ మీడియా ద్వారా బీహార్‌కు చెందిన ఇషికా యాదవ్, మధ్యప్రదేశ్‌కు చెందిన నీరాజ్ బన్సల్‌కు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఫిబ్రవరి 20న పెద్దల సమక్షంలో ఇరువురూ వివాహం చేసుకున్నారు. మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్‌లోనీ ఓ అపార్ట్‌మెంట్‌లో ఇషిక, నీరజ్ నివాసముంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ భార్యాభర్తలు ఇద్దరూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా అదనపు కట్నం విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. భర్త వేధింపులు తట్టుకోలేక తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఇషిక ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇచ్చిన సమాచారంతో మియాపూర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అక్షరకలం

# ముునుగోడులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



అక్షరకలం చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సుమారు రూ.33 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల వైద్య సహాయం కోసం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కరంటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి బిక్షపతి నాయక్, స్థానిక సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి, గజం అనిత, ఇతర ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీలో ప్రజా పాలన -పథకాలపై అవగాహన ...

## స్థానిక సమస్యలపై గళం విప్పిన ప్రజలు ...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ప్రజలు తమ ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకువెళ్లారు. నందికొండ మున్సిపాలిటీ వాసుల ప్రధాన సమస్య అయిన కోతులు ,వీధి కుక్కలు డ్రైనేజీ లోపాలు, రోడ్ల







దుస్థితి వంటి అంశాలతో పాటు వైట్ రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు ,వితంతు పెన్షన్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు మొరపెట్టుకున్నారు. స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన అధికారులు, వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, అంగన్వాడి టీచర్లు , స్థానిక మహిళలు ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



అక్షర కలం : చిట్యాల

?నల్గొండ జిల్లా బహుజన రాజ్య స్థాపకుడు, మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని చిట్యాలలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ ?కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో మొగల్ పాలకుల నిరంకుశ పాలనలో సామాన్య ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించిన పాపన్న గౌడ్, ఒక సామాన్యుడిగా ఉంటే ఈ మార్పు సాధ్యం కాదని గ్రహించారని కొనియాడారు. గీత కార్మికుడిగా ఉంటూనే సైన్యాన్ని సమీకరించి, గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను సైతం స్వాధీనం చేసుకున్న ధీశాలి ఆయన అని గుర్తు చేసుకున్నారు. కుల మతాలకు అతీతంగా బీద, బిక్కి ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు ?పాల్గొన్న ముఖ్య నాయకులు?ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కునూరి శంకర్ గౌడ్, కోశాధికారి రేగుల గడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిపి ఉన్న లారీని ఢీకొట్టిన వాహనం.. యువకుడి దుర్మరణం

అక్షర కలం ; నకిరేకల్ నియోజకవర్గం





నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన ఊట్కూరి శ్రావణ్ కుమార్ (23), తన స్నేహితుడు శాలిగౌరారం మండలం తక్కెళ్ళపాడుకు చెందిన డ్రైవర్ భీమనపల్లి యాదగిరి (33) తో కలిసి అశోక్ లేలాండ్ వాహనంలో నార్కట్‌పల్లి నుండి డెకరేషన్ వస్తువులను లోడ్ చేసుకున్నారు. వీరు తిరిగి తక్కెళ్ళపాడు గ్రామానికి వెళ్తుండగా, మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో ఏపీ లింగోటం బ్రిడ్జిపైకి చేరుకున్నారు. ?ఆ సమయంలో సూర్యాపేట వైపు వెళ్తున్న టీఎస్ 36 టి 6499 నెంబర్ గల లారీ డ్రైవర్, ఎలాంటి ముందస్తు సిగ్నల్స్ ఇవ్వకుండా ఒక్కసారిగా రోడ్డుపై లారీని ఆపాడు. వెనుకనే వస్తున్న యాదగిరి తన వాహనాన్ని కంట్రోల్ చేయడానికి బ్రేక్ వేసినప్పటికీ, వేగంగా వెళ్లి లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ?ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు ఈ ప్రమాదంలో క్లీనర్ సీటులో కూర్చున్న శ్రావణ్ కుమార్ తలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న యాదగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుని తండ్రి ఊట్కూరి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

# నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02:

వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలో అమృత్ 2.0 పనుల పురోగతిని ఆకస్మికంగా సందర్శించి పట్టణంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న త్రాగునీటి సరఫరా, పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలం అయినందున ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ డిఈఈ ను ఆదేశించారు. పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించడమే అమృత్ 2.0 లక్ష్యమని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, సమయపాలనతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళా భవనం ప్రారంభం



అక్షరకలం ఆత్మకూరు (ఎం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సర్వేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా ప్రారంభించారు.?రాష్ట్రంలోనే మొదటి మహిళా భవనాన్ని తమ గ్రామంలో ప్రారంభించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు చట్టంలో ఎక్కడా లేదు

- సైబర్ మూసాలపై ప్రజలకు అవగాహన

మేడ్చల్, ఏప్రిల్ 2 (అక్షరకలం):

డిజిటల్ అరెస్టు, సైబర్ మోసాలపై మేడ్చల్ నేర విభాగం పోలీసులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్టు అనే పదం చట్ట పరిధిలో ఎక్కడ రాసిలేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తే



భయాందోళన చెందకుండా ఉండాలని సూచించారు. పోలీసు అధికారులు యూనిఫామ్ ధరించి డిజిటల్ అరెస్టులు చేయరని అలా చట్టంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తక్కువ ధర ఆశ చూపి వాహనాలు, మొబైల్ ఫోన్స్ అమ్ముతామని ముందే డబ్బులు అడిగితే డబ్బులు చెల్లించకూడదని, నేరుగా కొనుగోలు చేస్తేనే సైబర్ మోసం బారిన పడకుండా ఉంటారని చెప్పారు. పొరపాటున సైబర్ మోసానికి గురైతే 1930 నెంబర్కు కాల్ చేసే బాధితులు ఫిర్యాదు చేసుకోవాలని అన్నారు. సంబంధం లేని అవసరంలేని అప్లికేషన్లు మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేయకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శక్రులాల్, కానిస్టేబుళ్లు శ్యామ్ చౌహాన్, పూజిత, అక్షర, రాజు పాల్గొన్నారు.

# ఆత్మకూరు (ఎం) మండలంలో విప్ బీర్ల అయిలయ్య సుడిగాలి పర్యటన

అక్షరకలం ఆత్మకూర్ (ఎం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆత్మకూరు (ఎం) మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని చెరువులోకి గోదావరి జలాలు చేరిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొరిపిరాల, మోదుగుగుంట, సింగారం, కాల్వపల్లి గ్రామాల్లో మహిళా భవనాలకు శంకుస్థాపనలు, సి.సి. రోడ్ల ప్రారంభోత్సవాలు చేశారు. మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. పోలిమరాజుల బావిలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామ సభలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వేపల్లిలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, సర్పంచులు ఆంబోజు ధనమ్మ శంకరయ్య, సోలిపురం ఎల్లారెడ్డి, పన్నాల వనజ సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య,జిల్లాల శేఖర్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య, ముద్దసాని సిద్ధులు, జన్నాయి కోడె నాగేష్, పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి కల్పన ప్రభుత్వ లక్ష్యం..

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

హైదరాబాద్ : ఏప్రిల్ 2,( అక్షర కలం న్యూస్ ):

రాష్ట్రంలో 24 నెలల క్రితం ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి గురువారం పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 134.90 కోట్ల ప్రభుత్వం అందించిందని మంత్రి తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డు వంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి వివరించారు. వీటితోపాటు కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, కుటుంబ పెద్ద ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేద ప్రజలు తమ పిల్లలకు ప్రైవేటు విద్యను అందించలేని స్థితిలో ఉన్నారని పేద ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనేది ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్యం అని మంత్రి అడ్లూరి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక నిధులు కేటాయిస్తుంద ని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. నేరెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల !

**పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం.**

మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా– ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావం తులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి.



సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02:**

మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తురుష్క సైనికులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని, రాజ్యాధికార సాధనపై ప్రజలలో చైతన్యం కలిగించారని, బానిస ప్రజల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. మహనీయుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఎన్ శ్రీనివాస్, బిసి సంఘాల ప్రతినిధి కె లచ్చన్న, గౌడ సంఘం రాష్ట్ర ప్రతినిధి ముఖేష్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02:**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రభుత్వం గురువారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ, వార్డు సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి హాజరై, 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయని, చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 18 వార్డులు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులు, మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం



జరుగుతుందని, ఇందు కొరకు ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు. ఏప్రిల్ నెలలో 3 నెలల రేషన్ బియ్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రమంతట మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా ఇప్పటి వరకు 10 వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వడ్డీలేని రుణాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, రుణం పొందిన సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణం పొందవచ్చని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ కల్పించి రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కుటుంబ పెద్దగా గుర్తించి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలోని దాదాపు 6 వేల నుండి 7 వేలమంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయని, దివ్యాంగుల పింఛన్ల మంజూరులో దివ్యాంగత్వ పరీక్షల ధ్రువపత్రం ఆధారంగా అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని, దాదాపు 3 వేల ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, 300 ఇండ్లు పూర్తి చేయబడి బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులకు మోటారు సైకిళ్ళు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్నిబట్టి పంట మార్పిడి విధానాన్ని అమలుచేసి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగుపై వివరించడం జరుగుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ, పారిశుద్ధ్య అమలు, త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా సీజనల్, అంటు వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించవచ్చని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ శ్రీహరి పుట్టినరోజు వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోకుల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ శ్రీహరి జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్నేహితులు సన్నిహితులు హాస్పిటల్స్ సిబ్బంది మధ్య తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నిత్యం హాస్పిటల్ తరఫున సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ రోగులకు ఆప్త బంధువులా సేవలందిస్తున్న డాక్టర్ శ్రీహరికి హాస్పిటల్స్ సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బంధువులు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 : కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ముందుగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపించిన సందేశాన్ని గ్రామస్తులకు చదివి వినిపించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వివరించి దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుల వారిగా వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి తదితర పథకాల లబ్ధిదారులు వారి అనుభవాలను సభలో వివరించారు. ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలంటే సేంద్రియ వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని, పంట మార్పిడి విధానం పాటించాలని, గ్రామంలో కోతుల బెడదను నివారించాలని, అర్హత ఉన్న పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని గ్రామపంచాయతీలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఐదు అంచెలుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా 508 గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మరియు ఐదు మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి కోసం గ్రామాలు, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించడమే కాకుండా మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, మహిళ స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు బీమా తదితర ప్రాధాన్యత కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా ఎదిగే వయసులో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతనంగా జూన్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం మరియు ప్రీ ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం అమలు చేయడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగుల విద్యార్థుల కొరకు వాహన సౌకర్యం కల్పించడం జరుగుతుందని, కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ఎంపీడీవో, గ్రామ ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి తేజశ్రీ పై అగాయిత్యానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతాం

## బాధిత కుటుంబానికి పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి న్యాయం చెయ్యాలి. పి వై ఎల్, పి ఓ డబ్ల్యు,;


**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్ ఏప్రిల్,02)**

నారాయణ పేట మండలంల పల్లి గ్రామంలో 31.03.2026 నాడు అర్ధరాత్రి సమయంలో ఇంటి ఆవరణలో అవ్వతో నిద్రిస్తున్న చిన్నారి 4 సంవత్సరాల తేజశ్రీ నీ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనను నిరసిస్తూ ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) సంఘాల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బసిరెడ్డిపల్లి గ్రామంలో నిరసన చేయడం జరిగింది. అక్కడికి వచ్చిన నారాయణ పేట సిఐ శివశంకర్ తో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు, విద్యార్థునులకు రక్షణ కరువైంది. మొన్న మద్దూరు మండలం మోమినాపూర్ గ్రామంలో పాఠశాలలోనే విద్యార్థిపై ఉపాధ్యాయుడు దారుణమా మరువక ముందే బసిరెడి పల్లె గ్రామంలో నిద్రిస్తున్న చిన్నారిని అపహరించి అత్యాచారం చేసి హత్య చేసి పడేసి వెళ్లిన ఘటనను చూసి సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇలాంటి సంఘటనలు గ్రామీణ ప్రాంతాల్లో పదే పదే జరగడానికి ప్రధాన కారణం గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు ఉండటం ఏరులై పారుతున్నాయి. దీని వలన మద్యం తాగినా మైకంలో తల్లి చెల్లి అక్క , చిన్న పెద్ద తేడా లేకుండా ఆగాయిత్యానికి పాల్పడుతున్నారు. దీనికి తోడుగా డ్రగ్స్ గంజాయి గ్రామీణ ప్రాంతంలో కూడా లభించడం వాటికి కొందరు యువకులు బానిసలై వాటిని సేవించిన మత్తులో ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం, డ్రగ్స్ గంజాయిలను నియంత్రంచాల్సిన ప్రభుత్వాలు, అధికారులు వాటికి అమ్మకాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం వలన లాభాల కోసం నాసిరకం సరుకు అధిక రేట్లకు అమ్ముతూ ఉన్నారు. దీని ప్రభావం గ్రామాల్లో ఉన్న యువత విద్యార్థుల పై పడుతుంది. వాటిని సేవించిన వారు అనేక దారుణాలకు ఒడిగడుతున్నారు. అందులో భాగంగానే బసిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటననే ఉదాహరణ. ఈ దుర్మార్గపు ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. వారిని కఠినంగా శిక్షించాలి. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా చూడాలి. బాధిత కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలి. లేనియెడల ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి,నాయకులు ఎదురింటి లక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా ఉపాధ్యక్షులు జీ రాము, జిల్లా నాయకులు కృష్ణ, సంతోష్, నబి , కాశి, బాలు, ఏఐపికేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా

పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ లాహోర్ ఖలందర్స్ తమ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా విధించింది. భద్రతా నిబంధనలను ఉల్లంఘించి నలుగురు వ్యక్తులను జట్టు బస చేస్తున్న హోటల్ గదిలోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఆరోపణలు రావడంతో ఏకంగా రూ.10 లక్షలు (పాక్ కరెన్సీలో) ఫైన్ వేసింది. జట్టులో క్రమశిక్షణను కాపాడటం, జవాబుదారీతనాన్ని నిర్ధారించే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. పంజాబ్ పోలీసులు పీఎస్ఎల్ సీఈఓ సల్మాన్ నసీర్ కు రాసిన లేఖలో అఫ్రిదితో పాటు ఆ జట్టు ఆటగాడు సికిందర్ రజాపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు న్యూస్18 ఇంగ్లీష్ పేర్కొంది. నలుగురు సందర్శకులను హోటల్ లోకి అనుమతించాలని వీరు కోరగా భద్రతా సిబ్బంది నిరాకరించారు. అయినా సరే వారు ఆ నలుగురిని గదిలోకి తీసుకెళ్లారని, దాదాపు మూడు గంటల పాటు అక్కడే ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన పీఎస్ఎల్ సీజన్ లో లాహోర్ జట్టు పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం అందరికీ తెలిసిందే. వివాదాలు కూడా ఈ జట్టును వెంటాడుతున్నాయి. ఈ ఘటనపై లాహోర్ ఖలందర్స్ యాజమాన్యం స్పందిస్తూ, క్రమశిక్షణతో జవాబుదారీతనం ప్రదర్శించే ఉద్దేశంతోనే షాహీన్ షా అఫ్రిదిపై పది లక్షల రూపాయల జరిమానాను స్వచ్ఛందంగా విధించినట్లు వెల్లడించింది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కు పూర్తి వివరాలతో కూడిన వివరణను అధికారికంగా పంపినట్లు తెలియజేసింది. ఆటగాళ్లు, అధికారులు, ప్రేక్షకుల భద్రతను నిర్ధారించడంలో భద్రతా సిబ్బంది చేస్తున్న కృషిని ఫ్రాంచైజీ మనస్ఫూర్తిగా ప్రశంసించింది. నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించాలనే ఆలోచన ఆటగాళ్లకు లేదని, కేవలం ఒక చిన్న అపార్థం వల్లే ఈ సమస్య తలెత్తిందని ఫ్రాంచైజీ యాజమాన్యం వివరించింది. అయితే భద్రతా ప్రోటోకాల్స్ పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని వారు పునరుద్ఘాటించారు. మరోవైపు భద్రతా ఉల్లంఘన ఘటనకు తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని సికిందర్ రజా స్పష్టం చేశాడు. ఈ విషయంలో ఎవరినీ షాహీన్ బలవంతపెట్టలేదని తెలిపాడు. తన స్నేహితులు, కుటుంబ సభ్యులు వచ్చారని, వారిని గది వద్దకు తీసుకురావాలని తాను కోరినందుకే షాహీన్ సహాయం చేశాడని రజా చెప్పుకొచ్చాడు. హోటల్ నియమావళి గురించి తనకు పూర్తిగా తెలియదని, షాహీన్ కు కూడా ఈ విషయంపై పెద్దగా అవగాహన లేదని అన్నాడు.

# సురేశ్ రైనా రికార్డు బద్దలు


ఐపీఎల్ 2026 సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం, 15 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అదరగొట్టే ప్రదర్శనతో ప్రారంభించాడు. సోమవారం గువాహటిలోని బర్సపారా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. 128 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన అతనికి ఖాతా తెరవకముందే అదృష్టం కలిసొచ్చింది. సీఎస్‌కే ఫీల్డర్ కార్తీక్ శర్మ క్యాచ్ డ్రాప్ చేయడంతో బతికిపోయిన వైభవ్.. ఆ తర్వాత చెన్నై బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలతో హోరెత్తిస్తూ 17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేసి అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో అవుట్‌గా వెనుదిరిగాడు. ఈ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెన్నై జట్టును మ్యాచ్‌పై ఆశలు వదులుకునేలా చేశాడు. ఈ యువ కెరటం గత ఏడాది ఢిల్లీ పిచ్‌పై సీఎస్‌కే పైనే 33 బంతుల్లో 57 పరుగులు చేసి తన పరిణతిని చాటుకోగా, ఇప్పుడు విధ్వంసకర ఇన్నింగ్స్‌తో తన విశ్వరూపాన్ని పరిచయం చేశాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన మూడో బ్యాటర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో యూసఫ్ పఠాన్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్‌లతో కలిసి అతడు మూడో స్థానాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్‌లో యశస్వి జైస్వాల్ (13 బంతుల్లో), కేఎల్ రాహుల్, పాట్ కమిన్స్, రొమారియో షెపర్డ్ (14 బంతుల్లో) మాత్రమే వైభవ్ కంటే ముందున్నారు. ఇక రాజస్థాన్ రాయల్స్ తరఫున ఇది రెండో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ కావడం విశేషం.గత ఏడాది జైపూర్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 17 బంతుల్లోనే ఫిఫ్టీ (ఆ మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ సాధించాడు) చేసిన తన పాత రికార్డును అతడు ఇప్పుడు తిరగరాశాడు. సురేశ్ రైనా, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ లాంటి స్టార్లు 16 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా, ఈ కుర్రాడు వారిని కూడా వెనక్కి నెట్టేయడం గమనార్హం. తొలి పూర్తి స్థాయి టోర్నీలోనే ఇలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడటం రాజస్థాన్ ఫ్రాంచైజీకి ఎంతో సంతోషాన్నిస్తోంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక


## సినిమా
CINEMA





# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది.



# యూట్యూబ్‌లో దురంధర్-2

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం రికార్డుల వేటను కొనసాగిస్తోంది.

# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## గ్రామీణ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

కొండభీమనపల్లిలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడమే ధ్యేయం





**అక్షరకలం దేవరకొండ**

"ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, సేవాభావంతో అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోంది. ప్రతి గ్రామీణ సమస్యకు పరిష్కారం చూపి, పారదర్శకమైన పాలన అందించడమే మా లక్ష్యం," అని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కొండభీమన పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:రాష్ట్రాన్ని 2047 నాటికి దేశానికే ఆదర్శంగా నిలపాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం, ? 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళు మరియు మహిళా సాధికారత పథకాలు నిజమైన అర్హులందరికీ చేరేలా ఈ 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జామున మాధవ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణా రెడ్డి, డి ఎస్ పి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, ఏ డి ఏ శ్రీలక్ష్మి, సీఐ వెంకట్ రెడ్డి, సర్పంచ్ శ్రీనుతో పాటు వివిధ శాఖల మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇవి ప్రారంభోత్సవాలు మాత్రమే కాదు.. పేదల కలల ప్రతిరూపాలు: ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

"మేము చేస్తున్నవి కేవలం భవనాల ప్రారంభోత్సవాలు కావు.. దశాబ్దాలుగా పేద ప్రజలు కంటున్న సొంత ఇంటి కలలకు సజీవ ప్రతిరూపాలు. ప్రజా పాలనలో ప్రతి పేదవాడి స్వప్నం నెరవేరడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది," అని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పేర్కొన్నారు. దేవరకొండ మండలం, వద్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఉచ్చరాల తండాలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. లబ్ధిదారులు నేనావత్ రజిత -- రూప్సింగ్ దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ వేడుకలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత.ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహసౌకర్యం కల్పించడం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.అండగా ప్రభుత్వం: ప్రతి ఒక్కరికీ సురక్షితమైన నీడ ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. నూతన గృహంలో అడుగుపెట్టిన రజిత -- రూప్సింగ్ కుటుంబ సభ్యులు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ నాయక్, హౌసింగ్ డి ఈ నాగేందర్, పి ఆర్ ఏ ఈ శంకర్, పంచాయతీ కార్యదర్శి నమ్రజా, నాయకులు సత్యం, శంకర్ నాయక్, బిక్కు నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ చిన్న బీరప్ప

**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని ఉప్పల పహాడ్ గ్రామంలో ఈరోజు జరిగిన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి ,పారిశుద్ధ్యం ,విద్యుత్ ,ఆర ఆరోగ్యం ,అంగన్వాడి, మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాల పైన ఈరోజు గ్రామ సభలో ప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు ,గ్రామ పెద్దలు మహిళలు యువకులు ఆయా పార్టీల అధ్యక్షులు గ్రామసభలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులు పట్టు సాధించాలి

### కౌన్సిలర్ అంకురి సుమలత రాజేష్

### నవ భారత్ ఇన్నోవాటివ్ స్కూల్‌లో ఘనంగా 'సైన్స్ ప్రోగ్రాం'

### విద్యార్థుల మేధస్సుకు నిదర్శనం ఈ ప్రదర్శనలు

**అక్షరకలం దేవరకొండ**

నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక రంగాలపై సంపూర్ణ పట్టు సాధించాలని దేవరకొండ 3వ వార్డు కౌన్సిలర్ అంకురి సుమలత రాజేష్ పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలోని నవ భారత్ ఇన్నోవాటివ్ స్కూల్‌లో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా నిర్వహించిన 'సైన్స్ ప్రోగ్రాం' గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ సుమలత



రాజేష్, విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము తయారు చేసిన నమూనాల పనితీరును అతిథులకు వివరించారు. విద్యార్థుల ప్రదర్శనను చూసి ముగ్ధురాలైన కౌన్సిలర్, వారిలోని సృజనాత్మకతను మరియు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి పునాది వేస్తాయని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న చొరవను ఆమె అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ ఖాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో ఉపాధ్యాయులు మతిన్, సమీరా, నూరిన్ అర్ష, లావణ్య విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి ప్రదర్శనను విజయవంతం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు తల్లిదండ్రులను మరియు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఊరుమడ్ల నుంచే "ప్రగతి ప్రణాళిక"గళం

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు

### 99 రోజుల ప్రణాళికతో ముంగిటకే పాలన

### గుత్తా సుఖేందర్ రెడ్డి

### కొత్తగా 2 లక్షల పెన్షన్లు, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

### గ్రామసభలో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కలెక్టర్ చంద్రశేఖర్

### ఊరుమడ్ల శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గురువారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, ఊరుమడ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ భాను శ్రీ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్లు హాజరయ్యారు. గ్రామసభలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత నెల 30న రాష్ట్ర బడ్జెట్ ను ఆమోదించుకున్న విషయం తెలిసిందేనని, రాష్ట్రంలో కొత్తగా 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అలాగే నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విడతన ఇదివరకే బేస్మెంట్ వేసుకున్న వారికి, పిల్లర్లు వేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. విద్యాభివృద్ధిలో భాగంగా నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సీసీ రహదారులు అన్ని సౌకర్యాలు ఉన్నందున మోడల్ స్కూలును ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశంతో కోరారు. ఉరుమడ్ల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని, రెండు అంగన్వాడీ భవనాలు పూర్తి చేశామని, రెండున్నర కోట్ల రూపాయలతో చెరువును పటిష్టం చేశామని, రెండు కోట్ల రూపాయలతో గ్రామానికి బీటీ రహదారి మంజూరు అయిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రానున్న సంవత్సర కాలంలో ప్రజలకు



ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పథకాల కింద లబ్దిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ,మహిళకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వంటివి ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన పథకాల లో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, అన్ని వర్గాల ప్రజలకు జీవిత బీమా పథకం, దివ్యాంగులకు మోటారు బ్యాటరీ సైకిళు ,, రైతులకు మేలైన వంగడాలు ఇస్తున్నామని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ఆయా పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలన్నిటిని చదివి వినిపించడమే గాక, గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని వెల్లడించారు.అంతకుముందు గ్రామ సర్పంచ్ భానుప్రియ అధ్యక్షతన గ్రామసభ ను ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో జయలక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు. అంతకుముందు ఉరుమడ్ల గ్రామ శివారులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని

సంబంధించి మిగిలిపోయిన సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. గతంలో గ్రామంలో 11 మంది ఎస్సీలకు భూములు ఇవ్వడం జరిగిందని, అయితే దారిలేనందున ప్రత్యామ్నాయంగా మరో భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన మా భూమిని లబ్ధిదారులకు ఇప్పించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల





వీరేశం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గడచిన 2 సంవత్సరాలుగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వివిధ రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉరుమడ్ల గ్రామంలో చెరువులు, రహదారులు అన్నింటిని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఉరుమడ్ల గ్రామ అభివృద్ధిపై

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్లు ప్రారంభించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# జనగణన-2027కు పక్కాగా కసరత్తు చేయాలి -- దేవరకొండ ఆర్డీఓ

అక్షరకలం దేవరకొండ


భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న 'జనగణన (సెన్సస్ ) 2027' కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, పక్కా ప్రణాళికతో నిర్వహించాలని దేవరకొండ రాజస్వ మండలాధికారి (ఆర్డీఓ) అధికారులను ఆదేశించారు. గురువారం దేవరకొండలోని ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జనగణన ప్రక్రియలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామం వారీగా విడివిడిగా 'హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను' (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ ) ఏర్పాటు చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు వేర్వేరు రెవెన్యూ గ్రామాలను ఒకటిగా కలిపి (మెర్జ్ ) చూపకూడదని,



ప్రతి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఉండాలని స్పష్టం చేశారు. గణన సమయంలో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులు, డేటా ఎంట్రీ మరియు క్షేత్రస్థాయి శిక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కీలక సమావేశంలో దేవరకొండ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు , దేవరకొండ మున్సిపల్ కమిషనర్, మండల గణాంక అధికారులు , ఫీల్డ్ ట్రైనర్లు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. జనగణన ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ కోరారు.

# ప్రజా గాయకుడు, సాంస్కృతిక సారథి సభ్యులు తుర్కపల్లి జాహంగీర్ ఇకలేరు

యాదాద్రి భువనగిరి అక్షర కలం



ప్రజా గాయకులు, రచయిత, ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు, భువనగిరి గద్దర్ అలియాస్ ఎండీ జాహంగీర్ గురువారం తెల్లవారుజామున కనుమూశారు.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల వాస్తవ్యులు యండి. జహంగీర్ గుండె నోప్పితో బాధపడుతూ మృతి చెందారు. యండి. జహంగీర్ మూడు దశాబ్దాలుగా ప్రజలతో మమేకమైన ఉన్నారు .1992 సంవత్సరము నుండి 1999 వరకు ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా సభ్యులుగా పనిచేశారు. నిరంతరం పాలకుల విధానాలను ఎండగడుతూ తన ఆట, పాట, పల్లె సుద్దుల ద్వారా, నాటికల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి బహుజన పోరాటాల్లో ముందు నడిచి ప్రజలను ముందుకు నడిపించారు. కూలీ పోరాటాల్లో ,ఉద్యమాల్లో, బీడీ, పవర్ లూమ్స్, హమాలి, సంఘటిత, అసంఘటిత ఉద్యమాల్లో ఆయన పాత్ర చిరస్మరణీయం. రైతాంగ పోరాటాలలల్లో గానీ కూలీల పోరాటాల్లో గానీ ఏ ఉద్యమం జరిగినా జహంగీర్ ఆట, పాట లేకుండా జరిగేది కాదు. ప్రజానాట్యమండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు భువనగిరి పట్టణంలో 1993 సంవత్సరములో జరిగినప్పుడు మూడు నెలల పాటు మహాసభల జయప్రదం కోసం ఉమ్మడి భువనగిరి లోని ప్రతి గ్రామంలో ఆట, పాటలు, పల్లె సుద్దుల ద్వారా ప్రచారం నిర్వహించే దాంట్లో, మహాసభలను జయప్రదం చేసే దాంట్లో జహంగీర్ పాత్ర చాలా గొప్పది. కుల వివక్షకు వ్యతిరేకంగా 1998లో గ్రామ గ్రామాన జరిగిన ప్రచారంలో కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపాలని ఎన్నో కళారూపాలను ప్రదర్శించాడు. కూలీ పోరాటాల ఉద్యమంలో గ్రామం గ్రామం తిరిగినప్పుడు కూలీల అక్కలను, అన్నలను ఏకం చేసి కూలీ పోరాటాల ఉద్యమాలు నడపాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యుడిగా, భువనగిరి ఉమ్మడి డివిజన్ ఉపాధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన ప్రజా గాయకుడు కామ్రేడ్ యండి. జహంగీర్, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో గాయకుడిగా పనిచేసి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాల టీములో సారథి కళాకారుడిగా తన జీవితాన్ని కొనసాగిస్తూనే ప్రజా సంఘాలు నిర్వహించే ప్రతి పోరాటంలో తన ఆట, పాట పాల్గొన్నారు. గత సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ గ్రామన ప్రచార కార్యక్రమంలో, కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన మహా ధర్నాలో కూడా తన ఆట, పాటను ప్రదర్శించి కూలీలను చైతన్యపరిచారు. ప్రతి సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సామాజిక విప్లవ వీరులైన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతుల ఉత్సవాల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎన్నో కళారూపాలను ప్రదర్శించి మహానుభావుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరి గుండెల్లో నింపాడు, గురువారం గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. జాహంగీర్ లేని లోటును తీర్చలేము, చిన్ననాటి నుండి ఎర్రజెండా చేతబట్టి ప్రజా గాయకుడిగా, రచయితగా సమ సమాజ నిర్మాణం కోసం, దోపిడి కి వ్యతిరేకంగా, రైతు రాజ్యం కోసం పనిచేసిన జాహంగీర్ స్ఫూర్తిని మరవకుండ వారి ఆశయ సాధన బాటలో పయనిద్దాం.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.. ఎమ్మెల్యే బాలు నాయక్

## డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

## పైప్‌లైన్లు, మోటార్ల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశం

అక్షరకలం దేవరకొండ

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అధికారులను హెచ్చరించారు. గురువారం



దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వేదికగా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో పైప్‌లైన్ల లీకేజీలు, మోటార్ల రిపేర్లు వంటి చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలి. నీటి సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకూడదు.ప్రతి గ్రామానికి తాగునీరు సక్రమంగా అందుతుందో లేదో క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి.వేసవిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ డబ్ల్యూల్ డిఈ నాగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవరకొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు ఏఈలు యువరాజ్, ధనంజయ్, మాల్యాద్రి, శేఖర్, హుస్సేన్, వెంకటేష్, సాయి వివేక్, లింగం, శ్రీలేఖ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

## కవితా రెడ్డి నియామకంతో బీజేపీలో నూతనోత్సాహం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి



అక్షరకలం కోదాడ

కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని పోయి సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసిన గోలి పింగల్ రెడ్డి



అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లికుంట కు చెందిన పేరబోయిన బాలమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. బాలమ్మది నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తన వంతు సాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గురువారం ఆ నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరబోయిన బస్వరాజ్ యాదవ్ చేతుల మీదగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లుట్ల సుధాకర్, హనుమాన్ యూత్ అధ్యక్షులు పేరబోయిన గణేష్, నెల్లుట్ల రాజు, నర్రోల బాలస్వామి, పేరబోయిన రాజు, నెల్లుట్ల లక్ష్మయ్య శ్రీశైలం, పేరబోయిన బాలకృష్ణ, ధర్మేష్, భాస్కర్, నెల్లుట్ల బస్వయ్య, అశోక్, మరియు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం



## కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణంలోని 19వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభకు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, ధరావత్ హాజీనాయక్, తిగుళ్ల నాగేశ్వరరావు, పోటు రంగారావు, విద్యాసాగర్ రావు, యాదగిరి రావు, ఖాదర్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు

## ---జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

ఈనెల 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 5 న ఉదయం 9 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులుచే పూలమాలలు వేసే కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం ఎన్‌జీ కళాశాల ఎదుట సమావేశం ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# ప్రజల ముంగిటకే ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

## -- 33వ వార్డ్ కౌన్సిలర్ పగిడిపల్లి ఏసుపాదం

అక్షరకలం కోదాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పగిడిపల్లి ఏసుపాదం గారు మాట్లాడుతూ.... వార్డులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు స్వీకరిస్తారన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వార్డులో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలతో నేరుగా మమేకమవుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ గారు తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకట రత్నం బాబు వార్డ్ కౌన్సిలర్ పగిడిపల్లి ఏసుపాదం, యువ నాయకులు ఎండీ. ఇమ్రాన్, సంతోష్ రోషన్, వార్డ్ ముఖ్య నాయకులు,మున్సిపల్ అధికారులు వార్డ్ ఆఫీసర్లు వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# సర్పంచ్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కడప గండి తండాలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ సర్పంచ్ కరంటోతు రాము నాయక్ ఆధ్వర్యంలో విజయవంతం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రాము నాయక్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ నుండి ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ లో తండాలోని ప్రజలు ఆరోగ్యం ఇబ్బందుల్లో ఉన్న వాళ్లు డాక్టర్లతో చెక్ చేసుకుని తగిన సూచనలు మందులను తీసుకున్నారు.సర్పంచ్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వాళ్లు ఉచిత హెల్త్ క్యాంపు ను నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది,వార్డు మెంబర్లు,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఉద్యమకారుల మండలాధ్యక్షుడుగా కోళ్ళూరి వెంకటేశ్వర్లు



అక్షర కలం కోదాడ

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా కోదాడ మండల అధ్యక్షులుగా కోళ్ళూరి వెంకటేశ్వర్లు ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అలాగే స్వతంత్ర సమరయోధులను గుర్తించినట్లుగా తెలంగాణ ఉద్యమకారులను కూడా గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులను ఇచ్చి రైలు, బస్సుల లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, 250 చ:గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి ని నిర్మించాలని, ఉద్యమకారులకు పెన్షన్ లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఏనుగుల ఎల్లేశ్వరరావు, బాలెబోయిన ఏడుకొండలు, హసన్ అలీ, కొత్త శ్రీనివాసరావు, జిల్లా బాస్ బాబు, బట్టు నాగయ్య, బానోత్ ముని, వెంకటేశ్వర్లు ఏడుకొండలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా'

### 43.50 లక్షల రుణమాఫీ చెక్కుల పంపిణీ

### హర్షం వ్యక్తం చేసిన చేనేత కార్మికులు



అక్షరకలం చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారుల 43 లక్షల 50 వేల రూపాయలు చేనేత కార్మికుల రుణమాఫీ డెమో చెక్కును, అలాగే చేనేత భరోసా,సుమారు 5 ఐదు లక్షల 40,000 వేల రూపాయల డెమో చెక్కును రిలీజ్ చేనేత కార్మికుల సమక్షంలో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,నారాయణపురం ఎమ్మార్వో శ్రీనివాస రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ డివో,రాజేశ్వర్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్,సహకార సంఘం డైరెక్టర్లు,వంగరి రఘు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,సురేపల్లి జనార్ధన్,స్థానిక వార్డు మెంబర్లు,సూరపల్లి వెంకటేశం,సింగం బిక్షపతి,సహకార సంఘం మేనేజర్,విడం వెంకటేశం,ప్రొడక్షన్స్ ఇంచార్జ్,గుర్రం సత్యనారాయణ,నారాయణపురం చేనేత కళాకారులు,స్థానిక వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతోనే వార్డుల అభివృద్ధి

### మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ

### అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

అక్షరకలం దేవరకొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో గురువారం వార్డు సభలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ గారి అధ్యక్షతన 20వ వార్డులో ప్రత్యేక సభ ఏర్పాటు చేయగా, 1 నుండి 19 వార్డుల వరకు సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ పున్న శైలజ మరియు మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల లబ్ధిని ప్రజలకు చేరవేయడమే ఈ సభల ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల పనితీరును సమీక్షించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమలు



చేయబోయే కొత్త పథకాలు, వార్డుల అభివృద్ధి పనులపై ప్రణాళికలను వివరించారు. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు.

# సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

అక్షరకలం నల్గొండ

నల్గొండ నగరంలోని ఆర్టీసీ కాలనీ బస్టాండ్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని, గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ నేడు నూతన భవన్లోకి ప్రవేశిస్తున్న హాస్పిటల్ డాక్టర్లకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్, డైరెక్టర్ హాస్పిటల్ రాపోలు అవంతు, డాక్టర్లు రాపోలు అనిల్ కుమార్,దేవి, నగర ప్రముఖులు



వివిధ పార్టీల నాయకులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు- ప్రతి ఒక్కరికీ అందాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని 31వ వార్డులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ఏ99 కార్యాచరణలో బాగంగా జరిగిన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు .ముందుగా జాతీయ గీతాలాపనతో వార్డు సభను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి అందేలా చూస్తామన్నారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, డైట్ చార్జీల పెంపు , తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దుకుంటూ ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యమై గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందని కలెక్టర్ వార్డు ప్రజలకు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు లబ్ధిదారులు పొందుతున్న వివరాలను క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం-ఇంటర్మీడియట్ కు విస్తరణ, వివరణ ప్రతిభావంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటర్ వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రియ వ్యవసాయం పథకాలపై గ్రామ సభలో ప్రజలకు వివరించారు. ఈ వార్డు సభలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, 31 వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్, సంబంధిత అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి లో వైభవంగా హనుమాన్ జయంతి ర్యాలీ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ గురువారం సంగారెడ్డి పట్టణంలోని భవాని మందిరం నుండి భవాని మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరావు దేశ్పాండే, మందుల నాగరాజ్ కసినివాసు, దోమల విజయకుమార్ ప్రారంభించడం జరిగింది. వేలాదిమంది యువత కాషాయపు జెండాలు చేతపట్టి ద్విచక్ర వాహనాలపై జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేస్తూ సంగారెడ్డి పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. శ్రీ వైకుంఠపురం ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించి హనుమాన్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది మీ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని మెయిన్ రోడ్ బైపాస్ రోడ్డు శోభాయాత్ర కొనసాగించడం జరిగింది అనంతరం శ్రీ వైకుంటపురం ఆలయంలో అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు థిస్ పాండే, మందుల నాగరాజు, కసిని వాసు దోమల విజయకుమార్ ద్వారకా రవి, సాహితీ రాము రమేష్ యశ్వంత్ శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్ వెంకట్ రెడ్డి నరేన్ దేశ్పాండే తొంట సునీల్, ప్రవీణ్ బజరంగ్దళ్ నాయకులు లక్ష్మణ్,సృజన్ వెంకట్ భవాని ప్రసాద్ ప్రణయ్, ,అభిలాష్ ,విష్ణు ,సాయి, పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి ..... జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

### బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్, బిసి కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మికుల అధ్యక్షులు రమేష్, వీరేశం, ఆశన్న, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం బార్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన. కొడాలి.శ్రీనివాసన్,



అక్షర కలం / భద్రాచలం

గురువారం ఈరోజు న భద్రాచలం బార్ అసోసియేషన్ రెండు వేల ఇరవై ఆరు – ఇరవై ఏడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఎన్నికల అధికారులుకే.విద్యాసాగర్, శ్రీమన్నారాయణ,చేతుల మీదుగా ముఖ్య అతిథులు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివనాయక్,దుర్గా భవాని,చేతుల మీదుగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగినదిబార్అధ్యక్షుడుగా కొడాలి.శ్రీనివాసన్,ఉపాధ్యక్షుడుగా సున్నం.రమేష్ , ప్రధాన కార్యదర్శిగా పూసల.శ్రీనివాసచారి, జాయింట్ కార్యదర్శి తాత.లలిత,గేమ్స్ సెక్రెటరీగా బండి.రాంప్రసాద్,లైబ్రరీ సెక్రెటరీగా పగడాల.కవిత,లేడీస్ రిప్రజెంట్ పి.తరుణి,కల్చర్ సెక్రటరీగా కొర్చ.కృష్ణార్జున,ప్రమాణ స్వీకారం చేశారు సీనియర్ న్యాయవాదులు ఎం.రమణారావు, పలివెల.నరసింహారావు,గొడవర్తి. నాగరాజు, పోకల.కృష్ణమోహన్, సురేష్ కుమార్, రేపాక. కృష్ణకుమారి అవులూరి.సత్యనారాయణ,కే. ప్రకాష్ ,ఏవి.కృష్ణ ప్రసాద్,సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ బెంచ్ బార్ మధ్య రిలేషన్షిప్ మరియు మొబైల్ కోర్టు గురించి న్యాయవాదుల వివిధ సమస్యలపై తక్షణ పరిష్కార కొరకు ప్రయత్నిస్తానని ఆయన తెలియజేశారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ అంకిత్.

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలను నిర్దేశించి సమయానికి పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జనగణనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ క్రియేషన్‌ను వేగవంతం చేయాలని, జనగణన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్‌ల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై కూడా సమగ్ర సమాచారం కోరారు. వచ్చే వారంలో జిల్లాలోని అందరు తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, ఈ సెక్షన్ సూపరిండెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గుండెపోటుతో వ్యక్తి మృతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటకు చెందిన బండారు శోభనబాబు (38) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో మలవిసర్జనకు వెళ్లిన ఆయన ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో, కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి చూడగా అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. శోభనబాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఎంపీ వద్దిరాజు భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాల్సిందిగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రకటించడాన్ని తమ పార్టీ స్వాగతిస్తున్నదని,ఇదేసమయంలో భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు –2026పై రాజ్యసభలో గురువారం జరిగిన చర్చలో ఆయన పాల్గొని ప్రసంగించారు.అమరావతి నిర్మాణానికి భూమి పూజ జరిగినప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆ కార్యక్రమానికి హాజరై హృదయపూర్వకంగా స్వాగతించిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అన్నదమ్ముల్లా విడిపోయి రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసుకుందామనేది మొదటి నుంచి కూడా తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు.

# తిప్పర్తికి త్వరలోనే ముఖ్యమంత్రి రాక

### మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

### 99 రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### తిప్పర్తి వేదికగా సంక్షేమ శంఖారావం.. ఏప్రిల్ 1 నుంచే 'ఇందిరమ్మ జీవిత బీమా

### తిప్పర్తి మండల అభివృద్ధిపై వరాల జల్లు

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు

### 20 వేల ఆర్థిక సాయం

### 26 కోట్లతో పీహెచ్‌సీ, 6 కోట్లతో జూనియర్ కళాశాల, 70 లక్షలతో నూతన జీపీ భవనం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.గురువారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రానున్న మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు,సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని, అందుకే ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు, తెలంగాణ మోడల్ స్కూల్ లను నిర్మిస్తున్నామని ఈ పాఠశాలల కు విద్యార్థులను తీసుకువెళ్లేందుకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు, నూతనంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నదని, రాష్ట్రంలోని మూడు కోట్ల 15 లక్షల మంది ప్రజలకు లాభం చేకూరేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకం అమలు చేయనుందని, ప్రమాదంలో లేదా జబ్బులతో ఎవరైనా చనిపోతే ఇందిరమ్మ జీవిత బీమా అమలవుతుందని, ఏప్రిల్ ఒకటి నుండి ఈ పథకం ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు. అలాగే ఎల్ కె జి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించే కొత్త పథకాన్ని కూడా అమలు చేయనున్నామని, దివ్యంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలు అందిస్తున్నామని, రైతులు సేంద్రియ వ్యవసాయంతో పాటు, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కోరారు. తిప్పర్తి మండల కేంద్రంలో 60 లక్షలతో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని, మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తున్నామని, 6 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల మంజూరు చేసామని, 26 కోట్ల రూపాయలతో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జీవో త్వరలో రానుందని, 15 రోజుల్లో టెండర్లు పిలిచి అన్ని సేవలు అందించేలా పీహెచ్సీ ని తీర్చిదిద్దుతామని, అలాగే కనగల్ లో సైతం పిహెచ్ సి ని మంజూరు చేసినట్లు చెప్పారు.






మండలంలో గతంలో 100 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిధులు లేనందున మధ్యలో నిర్మాణాలు ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయిస్తామని, నెల రోజుల్లో గృహప్రవేశాలకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశాల కోసం తన సొంతంగా ప్రతి ఇంటికి 20వేల రూపాయలు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు, ఇదివరకే 130 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామన్నారు.మండలంలో గ్రామ సమాఖ్య భవనాలను నిర్మిస్తున్నామని, సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు, సాగునీరు అందించే కాలువల మరమ్మతులకు మూడున్నర కోట్ల రూపాయలు వెచ్చించి లైనింగ్ చేపట్టామని, మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం పాతబడిపోయినందున 70 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని చూడాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తిప్పర్తి మండలానికి రెండు బస్సులు ఇచ్చేందుకు మంత్రి హామీ ఇచ్చారు. అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని, మహిళలకు ఇదివరకే వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండలం సమాఖ్య ద్వారా 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మహిళా సంఘాలు ముందుకు రాగా, అందుకు వెంటనే మంత్రి స్పందిస్తూ మహిళా సంఘాల చేత మూడు దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. తిప్పర్తి మండల కేంద్రానికి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

--- కలెక్టర్ మాట్లాడుతూ....

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో 100 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వగా గతంలో నిధుల చెల్లింపుతో ఆగిపోయాయని ,మంత్రి ఆదేశంతో తక్కిన నిధులను వెచ్చించి త్వరగా నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవలే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10 వేల కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించారని ,మండలంలో 352 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరా మహిళ శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, రైతులకు రైతు భరోసా నిధులను ఇటీవల ప్రభుత్వం అందించిందని, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా సర్పంచుల వ్యవస్థ చాలా ముఖ్యమని అన్నారు. పేద కుటుంబాలకు ,అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ లబ్ధి అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ రజిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, ఎల్పిజి తదితర పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు వారు పొందిన లబ్ధిని తెలియజేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పట్టణంలో శ్రీసాయి గణేష్ డెంటల్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన సీఐ తాటిపాముల సురేష్.

అక్షర కలం / ఇల్లెందు.

ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి రహదారి మార్గంలో నూతనంగా ఏర్పాటైన శ్రీ సాయి గణేష్ డెంటల్ కేర్ ను గురువారం ఇల్లందు పట్టణ సీఐ తాటిపాముల సురేష్



ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ తాటిపాముల గణేష్ మాట్లాడుతూ కీర్తిశేషులు దిగ్గజ వ్యాపారవేత్త సుభాష్ గౌడ్ తనయుడు డాక్టర్ బి. వినయ గౌడ్ ఎండిఎస్,రూట్ కెనాల్ స్పెషలిస్ట గత ఐదు సంవత్సరాలుగా హైదరాబాదులో క్లినిక్ నిర్వహించి పేరు పొందిన డాక్టర్ గ హైదరాబాదులో గుర్తింపు పొందాడన్నారు. ఇటీవల వారి తండ్రిగారు మరణించడంతో వారి స్వ గృహమైన ఇల్లందులో నే పూర్తిస్థాయి ఆదునాతన టెక్నాలజీతో ఇల్లందులో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతి శనివారం ఉచితంగా దంత పరీక్ష చేయడం కూడా మధ్యతరగతి ప్రజలకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని అందుకు డాక్టర్ వినయ్ గౌడ్ ని అభినందిస్తున్నానని పట్టణ సీఐ తాటిపాముల సురేష్ పేర్కొన్నారు. ఖమ్మం, కొత్తగూడెం,మహబూబాద్ ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా మంచి నైపుణ్యం పేరుగాంచిన నగర డాక్టర్ ఇల్లందులో మనకు అందుబాటులో ఉండటం క్లినిక్ ప్రారంభించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని ఈ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రజలు సద్వినియోగపరచుకొని తమ పంటి బాధలను నివారించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, డాక్టర్ బి వినయ్ గౌడ్, మల్యాల శ్రీనివాస్ గౌడ్, తులసీరామ్ గౌడ్, స్థానిక లలిత కళామందిర్ యాజమాని సుదర్శన్ గౌడ్, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, బంధం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ ప్రజాపిర్యాదులపై జవాబుదారిగా ఉండాలి

### సమస్యల పరిష్కారం పాలకవర్గం కలిసి పని చేయాలి – సీపీఐ(ఎం)కొండెబోయిన నేత నాగేశ్వరరావు

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లిః ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళిక గ్రామసభలలో వచ్చిన ప్రజాపిర్యాదులపై పంచాయతీ పాలకవర్గం జవాబుదారిగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కోరారు.గురువారం సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సమస్యల పరిష్కారం కోసంపాలకవర్గం కలిసి పనిచేసి ప్రజామన్నలను పొందాలని సూచించారు. సింగరేణి గ్రామంలో సర్వేనెంబర్ 38 కబ్జాకి గురికాకుండా హద్దులు నిర్ణయించాలని, బీసీ హాస్టల్ ఎస్ఎం హాస్టల్ కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్ షెల్టర్ ఏర్పాటు తో పాటు నిర్మాణం పూర్తయిన ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.కస్తూరిబా,మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హాస్పటల్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు వర్షాలకు మునకకు గురవుతున్నాయని వాటికి గుట్టకిందగుంపు గుట్ట వద్ద గోదాం నిర్మాణం సందర్భంగా తీసే మట్టిని వినియోగించాలని సూచించారు. గత ప్రజా పాలన గ్రామసభలో 400 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించారని వారిలో కేవలం 75 మందికి మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్ 2, ఎల్ 3 మిగిలిన లబ్ధిదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైల్వే లైన్ కోసం ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. కోతులు వీధికుక్కలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కోల్ మైన్స్ సంస్థ నుండి సింగరేణి పంచాయతీకి అభివృద్ధి నిధులు తీసుకువచ్చేలా పాలకమండలి కృషి జరపాలని కోరారు గ్రామంలో మిగిలి ఉన్న వీధుల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు.హిందూ దళిత స్మశాన వాటిక హద్దులు నిర్ణయించాలని,వేసవికాలం ప్రారంభమైనందున నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు చేసుకున్న భూమిలేని పేదలు లందరికీ ఏడాది రూ.12వేలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ వినియోగదారుల అకౌంట్లో జమ కావడం లేదు వాటిని జమ చేయాలని దానికి పాలకవర్గం ప్రభుత్వానికి తీర్మానం ద్వారా కోరాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రావలసిన రూ 60 వేల బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.



# కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి విస్తరణకు భూ మార్పిడిని వేగవంతం చేయండి

## రైల్వే చైర్మన్ కు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విజ్ఞప్తి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ప్రధాన రహదారి విస్తరణ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉందని, ఇక్కడ వాహనదారులు, ప్రజలు నిత్యం ఇబ్బంది ఎదుర్కొంటున్న రీత్యా రహదారి విస్తరణకు కీలకమైన భూ మార్పిడి ప్రక్రియను వేగవంతం చేసి తక్షణం ఆమోదించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే చైర్మన్ సతీష్ కుమార్‌ను కోరారు.



బుధవారం రాత్రి ఢిల్లీలో ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు. కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి రహదారి విస్తరణకు అవసరమని, దీని ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఇది స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్ అని పేర్కొన్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద.. సమాన విలువ (జుమా) పద్ధతిలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 3,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చి, దానికి ప్రతిగా కొత్తగూడెం వద్ద రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇవ్వగా, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు సంయుక్త సర్వే పూర్తి చేసి అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు 2025 నవంబర్ 14న బోర్డుకు ప్రతిపాదన పంపినప్పటికీ ఇంకా ఆమోదం లభించలేదని వెల్లడించారు. ప్రజలకు మేలు చేసే ఈ అంశంపై ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణదారుల ఐదు వాహనాలు సీజ్...

## అక్రమ స్థిర చర ఆస్తులు అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు : పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణకు పాల్పడి పేద ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి కూడగట్టుకున్న సుమారు 45 లక్షల విలువ చేసే స్థిర చర ఆస్తుల అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపట్టినట్టు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇప్పటికే నిందితుల నుండి10 లక్షల 40 వేల విలువ చేసే ఐదు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన నిందుతులపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్, ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఆయా కేసులలో విచారణలో బాగంగా ఖానాపురం హవేలి పోలీసులు పోలీస్ కస్టడీకి తీసుకున్న నిందుతులు 1) బల్లి శ్రీనివాస్ ఏ శ్రీను, 2)పోలెబోయిన ముత్తయ్య, 3) కొప్పెర వెంకన్న, 4) తాళ్లూరి కృష్ణ, 5) కుంజా కృష్ణయ్య ఏ కృష్ణ, 6) కల్తీ రామ చంద్రయ్య, 7) బాణాల లక్ష్మణాచారి ని విచారణలో వెల్లడించిన వివరాలు ప్రకారంగా సుమారు 1549 మంది పేద ప్రజల (బాధితుల) నుండి వసూలు చేసిన రూ 2,88,38100/- డబ్బుల నుండి కొంత వరకు కోర్టుకు ఖర్చులకు, ర్యాలీలు, సర్వేలు, భూదాన్ వినోబా నవోదయ కాలనీలో తాత్కాలికంగా నిర్మించుకున్న ఇండ్లకు కరెంటు, నీరు, మిగతా సౌకర్యాల పేరుతో ఖర్చు చేశారని,మిగిలిన డబ్బును స్వప్రయజనాలకు, స్థిర ఆస్తుల సంపాదించుకోవడం కొరకు ఖర్చు పెట్టినట్లు నేరాన్ని అంగీకరించారని తెలిపారు.

# ప్రజా పాలనలో గ్రామసభ

## ఎమ్మెల్యే,తెల్లం.వెంకట్రావు,

## సర్పంచ్,పూనెం.కృష్ణ దొర,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలు వంటి అంశాలపై గ్రామసభలో చర్చలు జరిగాయి. ప్రజలు తమసమస్యలను నేరుగాఅధికారులదృష్టికితీసుకెళ్లగా,పరిష్కారానికిచర్యలుతీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం. కృష్ణ,ఉపసర్పంచ్ రత్నం కవిత గారు,వార్డు సభ్యులు సూరే. వెంకటచెంచుసుబ్బారావు, బొంబోతుల.రాజీవ్,బొంత.రమణ, బండారు.శరత్ బాబు,నర్రా వాణి, అబ్బినేని.వినీల



రాణి,కాపూరి.గోపి, పెద్దినేని.లక్ష్మి,కారం.సుజాత,నిట్టా రాజు,భూక్యసుశీల,కారందుర్గారావు, తాటి.ఉదయ్ కుమార్,ఇలమలఅశోక్ కుమార్,సున్నం ఈశ్వరమ్మ,సున్నం భూలక్ష్మి,జగ్గా కుమారి, తుర్రం మహేష్,ఇర్పా అనసూర్య పాల్గొన్నారు.అలాగే గ్రామపంచాయతీ ఈఓ శ్రీనివాస్,ఎం ఈ ఓ రమ,విద్యుత్ శాఖ ఏఈ రాజారావు,ఆర్ఐనాగేంద్రప్రసాద్,ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కిడ్నాప్ కేసులో పదిమంది నిందుతులను అరెస్ట్ చేసిన ముదిగొండ పోలీసులు

**అక్షర కలం/ కారేపల్లి:**





2026 మార్చి 25 న తెల్లవారుజామున పండ్రెగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ / ప్రస్తుత సర్పంచ్ భర్త అయిన పాము సిల్వరాజు ఉదయం తన ఇంటి నుండి బయలుదేరి వాకింగ్ చేసుకుంటూ ఖానాపురం వైపు వెళుతుండగా... ఊరి శివారులో గల బాబా సాహెబ్ మొక్కజొన్న చేను దగ్గరలోకి వెళ్ళే సరికి అశోక్ లేలాండ్ వాహనంలో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినారని, గత కొంతకాలంగా సిల్వరాజుపై అదే గ్రామానికి చెందిన షేక్ ఫక్రుద్దీన్ అతని కొడుకులు షేక్ బోధలు సాహెబ్, షేక్ ఖాసిం సాహెబ్ అనువారు వారి పాలివాండ్ల భూమి తగాదా విషయంలో మాట్లాడుతున్నాడని కోపంతో ఉన్నారని వారే సిల్వరాజును పాత కక్షలను మనసులో పెట్టుకొని కిడ్నాప్ చేసి ఉంటారని శివరాజు భార్య పాము స్వర్ణలత ఇచ్చిన పిర్యాదుపై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినారు. కిడ్నాప్ ను సవాలుగా తీసుకున్న పోలీస్ లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు, ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మురళి సారధ్యంలో ఎస్సై అశోక్ తో పాటుగా సిబ్బందిని రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి హైదరాబాద్ వారి లొకేషన్ ట్రేస్ చేస్తూ సిల్వరాజు ను గంటల వ్యవధిలోనే ట్రేస్ చేయటం జరిగినది.

పండ్రెగుపల్లి లో షేక్ ఇబ్రాహీం, షేక్ ఫక్రుద్దీన్ అను అన్నదమ్ములకు (08) ఎకరాల భూమి పంపకాల విషయంలో తగదా ఉన్నది. షేక్ ఫక్రుద్దీన్ తన తల్లిదండ్రులను పట్టించుకోకుండా హైదరాబాద్ లో ఉంటున్నందున షేక్ ఇబ్రాహీం తన తల్లి దండ్రులను పోషించాడు. తల్లిదండ్రులను పోషించినందుకు ఆ ఊరిలో ఉన్న పెద్ద మనషులు షేక్ ఇబ్రాహీం కు (03) ఎకరాల భూమిని ఇవ్వమని చెపుతారు, అందులో సిల్వరాజు కూడా గట్టిగా షేక్ ఇబ్రాహీంకు సపోర్ట్ చేస్తాడు. ఈసంవత్సరం జనవరి నెలలో షేక్ ఫక్రుద్దీన్, అతని కొడుకులు బోదల సాహెబ్ ఏ ముస్తఫా, షేక్ ఖాసిం సాహెబ్ కలిసి హైదరాబాద్ నుండి కిరాయి మనుషులని తీసుకు వచ్చి ఫెన్సింగ్ వేస్తుండగా, ఈ విషయం తెలిసి పాము సిల్వరాజు జనాలను తీసుకు వచ్చి ఫెన్సింగ్ వేయకుండా అడ్డుకున్నాడు. పాము సిల్వరాజు ప్రతి దాంట్లో అడ్డుపడుతున్నాడు, అతను బతికి ఉండగా భూమి వారికి దక్కదని, అతడిని ఎలాగైనా అంతం చేయాలని వీరు ముగ్గురు తండ్రి కొడుకులు కలిసి పథకం పన్ని హైదరాబాద్ కు చెందిన బోదల్ సాహెబ్ స్నేహితులైన (1) సయ్యద్ మహమ్మద్ ఏ బాబా, (2) మెయిర్బాన్ సింగ్, (3) డంగి సిక్లికర్ కులజీత్ సింగ్, (4) డంగి సిక్లికర్ ఆజాద్ సింగ్, (5) ఇస్మాయిల్, (6) కోమల (7) వీణ. నూర్ (8) వరికుప్పల తారుణ్ అను ట్రాలీ ఆటో డ్రైవరు అను కిరాయి మనుషులను సిల్వరాజును చంపితే 15 లక్షలు శుపారీ ఇచ్చే విధంగా మాట్లాడినారు. అడ్వాన్స్ గా 5 లక్షలు యిచ్చినారు. వారు అనుకున్న పథకం ప్రకారంగా పై ఎనిమంది వ్యక్తులు ఒక అశోక్ లేలాండ్ ట్రక్, ఒక స్విఫ్ట్ డిజైర్ వాహనంలో కత్తులు, ఇనుప రాడ్లు, పెట్రోల్ క్యాన్ వేసుకని తేదీ. 24.03.2026 న రాత్రి బయలు దేరి తెల్లవారి అనగా 25.03.2026 ఉదయం సమయంలో సిల్వరాజు ఖానాపురం రోడ్డుకు వాకింగ్ కు వస్తాడని తండ్రీ కొడుకులు ఇచ్చిన సమాచారం మేరకు అతడి కోసం ఎదురు చూస్తుండగా సిల్వరాజు ఒంటరిగా నడుచుకుంటూ వస్తుండగా బలవంతంగా అతడిని వారి వాహనంలో ఎక్కించుకుని కొట్టుకుంటూ చంపుతామని బెదిరిస్తూ, ఎవరూ గుర్తు పట్టకుండా మధ్యలో స్విఫ్ట్ డిజైర్ వాహనంలోకి మార్చి అక్కడి నుండి కొట్టుకుంటూ హైదరాబాద్ తీసుకు వెళ్ళినారు. ఇక్కడ బయలు దేరిన దగ్గర నుండి ప్రతి విషయం సయ్యద్ మహమ్మద్ ఏ బాబా, వీడియో తీస్తూ బోదల సాహెబ్ కు పంపిస్తూ, ఎక్కడ వరకు వచ్చింది ఫోన్ చేసి చెపుతున్నాడు. మధ్యలో ఒకసారి కుటుంబ సభ్యులతో బెదిరించి మాట్లాడించి, సిటీ మొత్తం తిప్పి ముదిగొండ పోలీస్ వారి చూపించిన చాకచక్యానికి నాదీ నగర్లో వదిలి వెళ్లిపోయినారు.

అప్పటినుండి ముద్దాయిల కోసం వెదుకుతుండగా, అందరూ కలిసి హైదరాబాద్ నుండి వైజాగ్ కు వారు ఉపయోగించిన వాహనాలలోనే పారిపోతుండగా, వారి కదలికలను పసిగట్టిన పోలీసులు తెలదారుపల్లి టోల్ ప్లాజా వద్ద ఈరోజు ఉదయం 8:00 గం,,లకు అరెస్ట్ చేసినారు. ముద్దాయిల వద్దనుండి ఒక అశోక్ లేలాండ్ ట్రక్, ఒక మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్, రూ,, 1,05, 000/- ల నగదు మరియు (08) సెల్ ఫోన్లు స్వాధీన పర్చుకోనైనది.

# పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

**అక్షర కలం / ఇల్లందు**



పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఇందిరమ్మ రాజ్య ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. గ్రామ సభల ప్రారంభం సందర్భంగా పట్టణ శివారు సీఎస్పీ బస్తి గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలందరికీ అండగా ఉంటుందని బడుగు బలహీన నిరుపేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే ధ్యేయంగా, పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కనకయ్య పేర్కొన్నారు. కనీ విని ఎరగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ప్రభుత్వమని గుర్తించి రాష్ట్ర మహిళలందరికీ తమ గృహం నుండి రాష్ట్ర రాజధాని వరకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, అంతేకాకుండా 200 యూనిట్ ఉచిత విద్యుత్ అందించిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. అంతేకాకుండా పది ఏళ్లు పరిపాలించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించలేని డబల్ బెడ్ రూమ్ సొంతింటి కలను, నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం నిరుపేదలందరికీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందని నిరంతరం అందిస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. ఐదు లక్షలు గా ఉన్న ఉచిత వైద్యానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల పెంచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించలేని సన్న బియ్యం పథకాన్ని రేషన్ కార్డులు ఉన్న వారికే కాకుండా సంక్షేమ హాస్టల్లో నివసించే పేద విద్యార్థులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వ న పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. ఇది మహిళా ప్రభుత్వమని మహిళలకు అండగా ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలందరూ అండదండలుగా ఉండాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మూడు సంవత్సరాల పరిపాలనా కాల పరిమితి ఉందని రానున్న కాలంలో తమ గ్రామాల మండలాల పట్టణాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఏ సంక్షేమ పథకమైన అందని పేద ప్రజలు ఇల్లందు ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి దరఖాస్తు అందజేయాలని దరఖాస్తులు పరిశీలించి సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మార్వో కోట రవికుమార్, ఇల్లందు ఎంపీడీవో కేధన్ సింగ్, చిరంజీవి,ఇల్లందు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్, వెటర్నరీ పాల్గొన్నారు.

# శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు ఘన వీడ్కోలు

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెంప్రతినిధి:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంవత్సర కాలం పాటు శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సౌరబ్ శర్మ శిక్షణ పూర్తిచేసుకుని వెళ్తున్న సందర్భంగా గురువారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , శిక్షణ కాలంలో సౌరబ్ శర్మ పరిపాలనా పనితీరులో చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం కనబరిచారని తెలిపారు . తాను కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా శిక్షణలో ఉన్న సమయంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, తన వద్ద పనిచేసిన అటెండర్ నుండి మర్యాద, గౌరవం వంటి విలువలను నేర్చుకున్నానని తెలిపారు.దివ్యాంగుల విద్యార్థుల కోసం పాఠశాల నిర్మాణానికి సౌరబ్ శర్మ రూపొందించిన ప్రత్యేక డిజైన్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని , ఆయన సృజనాత్మకతను అభినందించారు. ఐటిడిఏ పీవో రాహుల్ మాట్లాడుతూ , వైవిధ్యమైన జిల్లాలో శిక్షణ పొందిన సౌరబ్ శర్మ ఎంతో అనుభవం సంతరించుకున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకుని ఢిల్లీ నీతి ఆయోగ్‌లో ఆరు నెలల శిక్షణ కోసం వెళున్నారని చెప్పారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు పరీక్షలు నిర్వహించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. అలాగే, సికిల్ సెల్ అనీమియా పై ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ , జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వం, అన్ని శాఖల అధికారుల సహకారంతోనే విజయవంతంగా శిక్షణ పూర్తి చేయగలిగానని తెలిపారు. ఈ జిల్లాలో శిక్షణ కాలంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశం లభించిందని అన్నారు . సౌరబ్ శర్మ ఒక కష్టపడి పనిచేసే అధికారి అని, బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వినయంతో వ్యవహరిస్తారని అధికారులు కొనియాడారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఏవో అనంత రామకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జెసిబి తో తవ్వకాలు..

## బయట పడ్డ పురాతన మట్టి కుండలో దాదాపు డెబ్భై నాణేలు.

**అక్షర కలం/పినపాక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసక్తికరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. అశ్వాపురం మండలం బిజీ కొత్తూరులో గురువారం పొలం చదును చేసే పనిలో భాగంగా ఓరైతు జేసిబితో తవ్వకాలు జరుపుతుండ గా ఒక పురాతన మట్టి కుండ బయటపడింది.ఆ కుండలో నుండి సుమారు 70 పురాతన నాణేలు ఉండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది.పొలం పనులు చేస్తున్న సమయంలో కుండ బయటపడగానే అక్కడ ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు నాణేల ను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తుంది. అయితే నాణేల పంపకాల విషయం లో వారి మధ్య తలెత్తిన వివాదం కారణంగా విషయం కాస్త పంచాయతీ పోలీస్ స్టేషన్ కు చేరింది.ఇదే క్రమంలో ఓ వ్యక్తి దగ్గర ఉన్న రెండు నాణేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.పోలీసుల విచారణలో ఈ నాణేలు రాగితో తయారు చేయబడినట్లుగా గుర్తించారు.ఈ నాణేలు 14వ శతాబ్దానికి చెందిన బహుమనీ సుల్తానుల కాలానికి చెందినవిగా నిర్ధారించారు.పురాతన చరిత్రకు సంబంధించిన ఈ విలువైన నాణేలు బయటపడటం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పోలీసులు ఈ నాణేలను సంబంధిత పురావస్తు శాఖకు అప్పగించే ప్రక్రియలో ఉన్నారు.గతంలో కూడా బిజీ కొత్తూరు ప్రాంతంలో కొందరికి బంగారు నాణేలు దొరికినట్లుగా చెప్తున్నారు స్థానికులు.సంబంధిత పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని తవ్వకాలు జరిపితే మరింత సమాచారం బయటపడే అవకాశం ఉంటుందంటు న్నారు చరిత్రకారులు.



# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో మురికి కాలువల నిర్మాణాలు చేపట్టాలి

### సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

యాదాద్రి భువనగిరి అక్షర కలం




ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డుల్లో మంచినీటి సౌకర్యం, మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. గురువారం 8వ వార్డులో జరిగిన వార్డు సమావేశంలో ఆయన మున్సిపల్ కౌన్సిలర్ తాహెర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ లో కొన్ని వార్డుల్లో మంచినీటి సరఫరా జరగడం లేదని,ఖాజీమహల్ల లో మురికి కాలువలు లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అర్బన్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా మురికి కాలువల(అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. 8 వ వార్డు సమావేశంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ వినోద్, మున్సిపాలిటీ సిస్టం మేనేజర్ ధర్మ తేజ రెడ్డి, రీసోర్స్ పర్సన్ ధనలక్ష్మి, ఏ ఎన్ ఎం ప్రేమలత, ఆశా వర్కర్ ఇందిరా, నాయకులు బబ్లూ, హాసియా, సధీమ్, పాల్గొన్నారు.

# పెద్ద కొండూరు లోని వెల్ నెస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ శిరీషా ఇస్తారి



యాదాద్రి భువనగిరి అక్షర కలం

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలో ప్రతి గురువారం నిర్వహించే ఆరోగ్య శిబిరాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ శిరీషా ఇస్తారి కోరారు. ప్రతి గురువారం శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెల్ నెస్ సెంటర్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆశ్రమం లోని వృద్దులకు నాణ్యమైన ఆహారం తోపాటు ఆరోగ్యం కోసం నిర్వహించే వైద్య శిబిరాలు ఎంతో అవసరమని ఆమె అన్నారు, ఈ వైద్య శిబిరం లో వృద్ధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్తారి, వెల్ నెస్ సెంటర్ వైద్యులు డాక్టర్ వేముల నర్సింహా, ఆశ్రమం మేనేజర్ పద్మ, వృద్ధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఆర్ జె సి కృష్ణ.

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

స్థానిక సాయిరాం థియేటర్ ప్రాంతంలో వేసవి కాలం దృష్ట్యా శ్రీ శ్రీ శ్రీ విశ్వగురు స్ఫూర్తి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గురు వారం ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో





బాటసారుల దాహార్తి నీ తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయం అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ తరహా కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ రామారావు నువ్వుల రవికుమార్,జంగాల రవీంద్ర బాబు, కె.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం ఏఎస్అర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,రావులక్రాంతికుమార్ – లక్ష్మీ జానకీ గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ సందర్భంగా వారి కుటుంబసభ్యులతోకలిసికొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసిప్రారంభించినఎమ్మెల్యే .మాట్లాడుతూరాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకోరికనెరవేరుతున్నసందర్భంగాప్రజలురాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల.రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి,రెవెన్యూ – గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావుని,ఇందిరమ్మ కమిటీసభ్యులుచింతీరలరవికుమార్ ని రావుల క్రాంతికుమార్ కుటుంబ సభ్యులుశాలువాతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# రేపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జెండా మరియు ప్రభుత్వ ప్లెక్సీ ఏర్పాటు చేస్తాం

### ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన మీకు

### ఇంకా సిగ్గు లేదా

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పడి నుండి అర్హులకు ప్రజాపాలన అందకుండా చేస్తున్నారు

### రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో మీకు గుణపాఠం తప్పదు

### సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

అక్షర కలం సిద్ధిపేట ఏప్రిల్ 02:

ప్రజల ధనంతో సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేపు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు మీద ఫ్లెక్సీని ఫోటోలను



ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మంచి పాలన అందించేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాటలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు అని అన్నారు. ఆది చూసి ఓర్వలేక కొండం సంపత్ రెడ్డి లాంటి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలు అడ్డుకుంటున్నారు అని అన్నారు. ఎలాంటి అర్హత లేని కొండం సంపత్ రెడ్డి ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ఫ్లెక్సీని చింపివేస్తాడు అని అన్నారు. దానికి నిరసనగా రేపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేస్తాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజలు చూసి హర్షిస్తున్నారాని ప్రజలు తమను మర్చిపోతున్నారు. అనుకొని రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాకులాడుతున్నారు.త్వరలోనే మీపార్టీ కాలగర్భంలో కలుస్తుంది అని ఇప్పటికే మీ కారు గ్యారేజీలోనే ఉంది అని అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన మీకు ఇంకా సిగ్గురాలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పడి నుండి అర్హులకు ప్రజాపాలన అందకుండా చేస్తున్నారు అని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు 1340 సర్వేనంబర్ లో కొండం సంపత్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందని రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం సిద్ధిపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకుతిన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో మీకు గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. రేపు ఎట్టి పరిస్థితుల్లో అయినా క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జెండా ఫ్లెక్సీని ఏర్పాటు చేసి తీరుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాస అంజయ్య,మార్క సతీష్, బిక్షపతి,అర్షద్ హుస్సేన్,వహాబ్ అజ్మత్, ఖయాజుద్దీన్, చోటాస్మత్ అక్బర్, విజయ డానియల్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -- మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని , పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ



మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ




శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు.ట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట-- కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు.మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు.అందోల్ ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు.పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని , ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైనంపల్లిలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

అక్షరకలం దేవరకొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలన్నదే లక్ష్యం. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.?పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బాలు నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.? ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పుల్య నాయక్, ఉప సర్పంచ్ లాలూ నాయక్, కార్యదర్శి అంబెడ్కర్, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్.ఎం భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# రాయరావు పేట సర్పంచ్ ను పరామర్శించిన పలువురు కాంగ్రెస్ నేతలు

అక్షరకలం బీబీనగర్



బీబీనగర్ మండలం రాయరావుపేట సర్పంచ్ బొర్రా రమేష్ ను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. ఇటీవల సర్పంచ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వైద్య సేవలను పొంది, ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సర్పంచ్ ను పలువురు నాయకులు , కార్యకర్తలు కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలీ ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు దంపతులు, గ్రామ ఉపసర్పంచ్ యర్కల శివ గౌడ్, వార్డు సభ్యులు రొంపి ఆనంద్, చిన్నల రాజ, ఎర్రంబెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# తీలేరు గ్రామంలో గ్రామసభ ;



(అక్షర కలం నారాయణపేట, జిల్లా రిపోర్టర్, ఏప్రిల్, 02)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని తీలేరు గ్రామంలో, గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురారి, ఉపసర్పంచ్, అశోక్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు, వెంకట్ రాములు, రమేష్, సునిత, లక్ష్మి, అనంతమ్మ, మంజుల, దేవదాసు, ఆశన్న, అఖిలపక్ష నాయకులు, యువకులు, మహిళలు, పాల్గొని, ఆరోగ్యం ,విద్య, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో, వైద్యాధికారి కిరీటి కుమార్, విద్యుత్ అధికారి మహేష్ కుమార్, జిపిఓ, ఆంజనేయులు గౌడ్, గ్రామ కార్యదర్శి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా, రక్తదాన శిబిరం.

### ముఖ్య అతిథిగా, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ;





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,02)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా మందిపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రైన్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు. రక్తదానం అత్యంత మహత్తరమైన దానం అని, అత్యవసర క్షణాల్లో రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది సమాజంలో సేవా భావాన్ని పెంచుతుందని చెప్పారు. అనంతరం రక్తదానం చేసినవారిని, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, రాఘవేందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి, కిష్టాపూర్ సర్పంచ్ కొండయ్య, ఉపసర్పంచ్ నరేష్, అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాకొండా గ్రామంలో గ్రామసభ విజయవంతం ;

### – గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్ 02)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రాకొండ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదం పుల్లయ్య, ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి, గ్రామసభ ఇన్చార్జి యాదవ రెడ్డి, ఏ ఎస్ ఐ ఎల్లయ్య, గోపాలమిత్ర



ఖజామీయ, జిపిఓ రాఘవేందర్, వివిధ శాఖల అధికారులు, గ్రామ వార్డు సభ్యులు, మంగమ్మ, పద్మమ్మ, సురేఖ, మణెమ్మ, రాజు, తదితరులు పాల్గొని, వైద్య, పరిశుభ్రత,



ఇందిరమ్మ ఇండ్ల, గ్రామీణ అభివృద్ధి, నీటి సమస్య, ఉపాధి హామీ, తదితర పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు, పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి

### అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు పాపన్న చరిత్ర ఒక ప్రేరణ

### సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:





పాపన్న ఆశయాలతో బహుజన సమాజ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది అని సిద్దిపేట పట్టణం లో ఈ రోజు అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతర ప్రేరణగా నిలిచిన, తెలంగాణ గడ్డపై తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ఎన్సాన్ పల్లి చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న అణగారిన వర్గాల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. తెలంగాణ నేలపై సామాన్య ప్రజల కోసం రాజ్యాన్ని స్థాపించి బహుజనుల గౌరవాన్ని కాపాడిన తొలి చక్రవర్తిగా పాపన్న చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాపన్న చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, బహుజన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పూజల హరికృష్ణ స్పష్టం చేశారు. పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం మరింతగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క సతీష్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసా అంజన్న, పూజల గోపికృష్ణ, ఎర్ర మహేందర్, అర్షద్, టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, గాయశుద్దీన్, వాహబ్, ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, అజ్జు యాదవ్, జనార్ధన్ రెడ్డి, అజమాత్, చోట అజమాత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలతో బహుజన సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:



నంగునూరు గ్రామానికి చెందిన పెరమని మల్లయ్య ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశానుసారం పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య , మాజీ ఎంపిటిసి జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్,వార్డ్ మెంబర్ సిర్రం సంపత్ బి ఆర్ స్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య కోల సతీష్ గౌడ్,దేవులపల్లి కనకయ్య,దేవులపల్లి ఐలయ్య, , కులం అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్,బిక్షపతి,దేవలపల్లి గణేష్,రామచంద్రయ్య పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన వంగ రాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:



హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వంగ రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేట ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక అయిన శ్రీ హనుమాన్ స్వామి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర దినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు నింపాలని కోరుకుంటూ, సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడాలని అభిలషించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ స్వామిని ఆరాధించి ఆయన దివ్య ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఆ భగవంతుని కోరారు.

# రైతులు పంటను దళారులకు అమ్ముకొని నష్టపోవద్దు

### అసెంబ్లీ లో పోరాడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం

### మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోగలరు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:



సిద్దిపేట మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు రైతు లు దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ రైతుల పక్షాన అసెంబ్లీ లో కొట్లాడితే వేంటనే ప్రభుత్వం దిగొచ్చి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారని సిద్దిపేట మార్కెట్ యార్డ్ కుడా లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని చెప్పారు.రైతు లు దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కంటె తక్కువ ధరకు ప్రైవేట్ కు అమ్ముకోని రైతులు నష్ట పోవద్దని రైతు లు నష్ట పోవద్దు అని అసెంబ్లీ లో మీ గురించి కొట్లాడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అయ్యేల చూసామన్నారు.కావున రైతు లు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలి



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:

సర్దార్ సర్వాయి పాపన్న గోల్కొండ నేలిన మహావీరుడు బహుజన వీరుడు పాపన్న వర్ధంతి సందర్భంగా నంగునూరు మండలం మహానీయునికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పాపన్న యొక్క జీవిత చరిత్ర భారతదేశంలోనే ప్రపంచాన్ని సృష్టించబోతున్న మహనీయుని నివాళులు అతని యొక్క సాయుధ పోరాట సమితి జై గౌడ ఉద్యమ కమిటీ ప్రతి సంవత్సరం రవీంద్రభారతిలో ఆగస్టు పదిన అతని యొక్క జీవిత చరిత్ర జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర మహనీయుడి యొక్క జీవిత చరిత్ర ఏప్రిల్ 2న జరిగే మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి 316 ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీడు గౌడ కులాల అన్నిటికీ చరిత్ర సృష్టించబోతున్న ఢిల్లీలో అతిపెద్ద జరుగుతున్న సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసియస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ముష్మీర్ పరశురాములు గౌడ్, ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కోల శ్రీధర్ గౌడ్,కోల మహేందర్ గౌడ్, కోల సతీష్ గౌడ్, బుడుగు నరసింహ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల సతీష్ గౌడ్, చిన్న బూరుగు కృష్ణా గౌడ్, కోల శ్రీకాంత్ గౌడ్, కోల రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వంగరాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 02:

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ



మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు వంగ రాజేశ్వర్ రెడ్డి కి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ ప్రజలు ఆలయ కమిటీ, వీఆర్ఆర్ టీం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955